షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 20 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## క్యాబినెట్‌లో ముగ్గురికి

# ఉద్వాసన?

రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటింది

ఏడాదిపాటు పూర్తి క్యాబినెట్ లేకుండానే పాలన సాగించారు.


మంత్రివర్గ విస్తరణ రేపు మాపు అంటూ కాలయాపనే జరుగుతోంది.

ఇక ఏడాది పాలనపై ఇటీవల సర్వే చేయించిన సీఎం రేవంత్‌రెడ్డి

ఈ సర్వేలో 10 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులపై వ్యతిరేకత వ్యక్తమైనట్లు గుర్తింపు

ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర క్యాబినెట్‌లో ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికేందుకు అధిష్ఠానం రేంత్‌రెడ్డికి అనుమతి ఇచ్చినట్లు సమాచారం

అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్?



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటింది. ఏడాదిపాటు పూర్తి క్యాబినెట్ లేకుండానే పాలన సాగించారు. రాష్ట్రానికి హోం మంత్రి, విద్యా శాఖ మంత్రితోపాటు పలు కీలక శాఖలకు మంత్రి లేకుండానే పాలన సాగిస్తున్నారు. ఇంకా ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. మంత్రివర్గ విస్తరణ రేపు మాపు అంటూ కాలయాపనే జరుగుతోంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తయింది. కీలక శాఖలకు మంత్రులులేకుండానే పాలన సాగింది. 18 మంత్రి పదవులకు గాను, ప్రస్తుతం 12 పదవులే భర్తీ అయ్యాయి. మరో ఆరు శాఖలు ఖాళీగా ఉన్నాయి. కీలకమైన హోం విద్యశాఖలు సీఎం వద్దే ఉన్నాయి. ఇలాంటి తరుణంలో కేబినెట్ విస్తరణ కోసం సీఎం, డిప్యూటీ సీఎం పలుమార్లు అధిష్ఠానం అనుమతి కోరారు. - మిగతా3లో

## ప్రభుత్వం మారినా.. తీరు మార్చుకోని అధికారులు

### పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు యాదవ్

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 19



ప్రభుత్వం మారిన కొందరు అధికారులు తమ తీరు మార్చుకోవడం లేదని పట్టణ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు యాదవ్ మండిపడ్డారు. ఆయన ఆదివారం మెట్ పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలకులు మొదలుకొని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు, కుమ్మక్కై ప్రజాధనాన్ని లూటీ చేశారని ప్రస్తుత ప్రభుత్వంలో కూడా కొందరు అధికారులు తమ తీరు మార్చుకోకుండా అదే వైఖరిని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఇటీవల బదిలీపై వెళ్లిన స్థానిక రెవెన్యూ మండల సర్వేయర్ అవినీతికి పాల్పడ్డట్లు రైతులు ఆరోపించారని, కొందరు రైతులు జిల్లా ప్రజావాణి లో సైతం ఆయన పై ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే సర్పంచుల పదవీకాలం ముగిసిన వారి స్థానంలో విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యనిర్వాహణ అధికారులు నియోజకవర్గంలోని పలు గ్రామ పంచాయతీల్లో ప్రజల దగ్గర చేతివాటం ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని, ఇప్పటికైనా వారు తీరు మార్చుకోకపోతే వారిపై ఖచ్చితమైన ఆధారాలతో నివేదిక రూపొందించి సీఎం రేవంత్ రెడ్డికి సమర్పిస్తామని తమ తీరు మార్చుకోని అధికారులను హెచ్చరించారు

## ఆకర్షిస్తున్న

# పెట్టుబడి దారులు

- సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటనలో మరో కీలక ముందడుగు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది.
- హైదరాబాద్‌లో రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ అగ్రగామి సంస్థ క్యాపిటల్ ల్యాండ్ ముందుకొచ్చింది
- 1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ఐటీ పార్క్ ఏర్పాటు



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ఆయన పర్యటన ఫలిస్తోంది. పెట్టుబడి దారులను ఆకర్షిస్తున్నారు. పెట్టుబడులు పెట్టేందుకు పారి శ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. కొన్ని పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో మరో కీలక ఒప్పందం జరిగింది. హైదరాబాద్‌లో రూ. 450 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ అగ్రగామి సంస్థ క్యాపిటల్ ల్యాండ్ ముందుకొచ్చింది. 1 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక ఐటీ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. సింగపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్యాండ్ కీలక నిర్ణయం ప్రకటించింది. ప్రీమియం సౌకర్యాలను కోరుకునే బ్లూ-చిప్ కంపెనీలు. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల నుండి పెరుగుతున్న డిమాండ్‌ను కొత్త ప్రాజెక్ట్ తీర్చనుంది. క్యాపిటల్ ల్యాండ్ కొత్త ప్రాజెక్ట్, హైదరాబాద్ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. క్యాపిటల్ - మిగతా3లో



## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభ మేళా

- ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా మహాకుంభ మేళా
- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణం
- యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయి
- అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చింది

## ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు వెల్లడి
- ''తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది.
- లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు
- గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది


ఖమ్మం:

తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి - మిగతా3లో

## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



- పరుగులు పెట్టిన భక్తులు!
- అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కొనసాగుతున్న మహా కుంభమేళా
- గంగానది తీరం వెంట టెంట్ సిటీలో ప్రమాదం
- సిలిండర్లు పేలడంతో దగ్ధమైన గుడారాలు



## భారత్‌లో డొనాల్డ్ ట్రంప్ పర్యటన?

- మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం
- భారత్ పర్యటనపై సలహాదారులతో చర్చించిన ట్రంప్
- అమెరికా అధ్యక్ష బాధ్యతల అనంతరం భారత్‌లో
- తర్వాత చైనాలోనూ ట్రంప్ పర్యటించే అవకాశం

# క్యాబినెట్‌లో ముగ్గురికి ఉద్వాసన?

-మొదటిపేజీ తరువాయి

అయితే రేపు, మాపు అంటూ వాయిదా వేసుకుంటూనే వచ్చాయి. ఇక ఏడాది పాలనపై సీఎం రేవంత్‌రెడ్డిఇటీవల సర్వే చేయించారు. ఈ సర్వేలో 10 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులపై వ్యతిరేకత వ్యక్తమైనట్లు గుర్తించారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి ఢిల్లీ వెళ్లిన సీఎం ఈ నివేదికను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర క్యాబినెట్‌లో ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికేందుకు అధిష్టానం రేంత్‌రెడ్డికి అనుమతి ఇచ్చినట్లు తెలిసింది. ఏడాది పాలనలో రేవంత్ సర్కార్‌పై ఎక్కువగా విమర్శలు, వివాదాలు రావడానికి ఆ ముగ్గురు మంత్రులే కారణమని తెలుస్తోంది. ఆ ముగ్గురి పనితీరు కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నట్లు సీఎం రేంవంత్‌రెడ్డి కూడా అసంతృప్తితో ఉన్నారు. అందుకే త్వరలో చేపట్టబోయే కేబినెట్ విస్తరణలో ముగ్గురిని తప్పించేందుకు అనుమతి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరినట్లు తెలిసింది.ఇక కేబినెట్ నుంచి తప్పించాలనుకుంటున్న ముగ్గురు మంత్రులకు ఇప్పటి వరకు తమ శాఖలపై పట్టు సాధించలేదని తెలుస్తోంది. ఇతర విషయాల్లో జోక్యం చేసుకుంటూ అనసవర వివాదాలకు కారణం అవుతున్నారట. అధిష్టానం గ్రీన్ సిగ్నల్ రావడంతో వారిని తప్పించడం ఖాయమైందని తెలుస్తోంది. వేటు పడే మంత్రుల్లో కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్‌రావు ఉన్నట్లు తెలిసింది. అయితే ఈ ముగ్గురిని తొలగించడం వలన పార్టీకి ఏమైనా ఇబ్బందులు వస్తాయా.. కేడర్ ఏమైనా వ్యతిరేకించే అవకాశం ఉందా అనే విషయాలపై ఇప్పటికే సీఎం రేవంత్ సర్వే నిర్వహించినట్లు తెలిసింది. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నవారిని తొలగించడమే మంచిది అన్న అభిప్రాయం కేడర్‌లోనూ వ్యక్తమైనట్లు సమాచారం.కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యంత వివాదాస్పద మంత్రిగా కొండా సురేఖపేరు తెచ్చుకున్నారు. మొదటి నుంచి ఆమె వ్యవహారశైలి దురుసుగానే ఉంది. ఇక విపక్ష నేతలపై ఆమె చేస్తున్న విమర్శలు, సినీ నటుడు నాగార్జున కుటుంబంపై చేసిన విమర్శలు, కేటీఆర్‌పై చేసిన విమర్శలు తీవ్ర దుమారం రేపాయి. ప్రజల్లో కూడా ఆమెపై తీవ్ర త్యతిరేకత ఉందని తెలిసింది. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో కూడా కొండా సురేఖ అతిజోక్యం కారణంగా ఎమ్మెల్యేలు, నాయకులు ఇబ్బంది పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. వరంగల్ జిల్లాలో పార్టీలో వర్గపోరు మొదలైంది. మెదక్ జిల్లా ఇన్‌చార్జిగా కూడా వివాదాలకు కారణమవుతున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు పెద్దగా కృషి చేయలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆమెను తప్పించాలన్న నిర్ణయానికి సీఎం రేవంత్‌రెడ్డి వచ్చారట.ఇక అసెంబ్లీ ఎన్నికలకు ముందు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరిన మరో సీనియర్ నేత జూపల్లి కృష్ణారావు సీనియర్ ఎమ్మెల్యే హోదాలో ఆయనకు మంత్రిపదవి దక్కింది. కానీ, ఆయన ఆశించిన మేరకు పని చేయడం లేదన్న టాక్ వినిపిస్తోంది. ఏడాదిగా తన శాఖపై పట్టు సాధించలేకపోయార్న విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలతో కూడా జూపల్లి సమన్వయం చేసుకోలేకపోతున్నారట. ఆయన వైఖరిపై జిల్లా నాయకులు అసంతృప్తితో ఉన్నారని సమాచారం. ఇటీవల యూబీ గ్రూప్ తెలంగాణ నుంచి కింగ్ ఫిషర్ బీర్లను ఉపసంహరించుకున్న వ్యవహారాన్ని సరిగా డీల్ చేయలేదని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారట.ఇక ఖమ్మం జిల్లా నుంచి సీనియర్ నేత హోదాలో మంత్రి పదవి దక్కించుకున్న మరో నేత తుమ్మల నాగేశ్వర్‌రావు ఆయనకు గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం చాలా ఉంది. కానీ, ప్రస్తుతం తన శాఖపై పట్టు సాధించలేదన్న విమర్శలు ఉన్నాయి. తరచూ వివాదాలకు కారణమవుతున్నారు. జిల్లాలో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి పనిచేయడం లేదు. ఖమ్మం జిల్లా నుంచి భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుకు మంత్రి పదవులు దక్కాయి. ఒకే జిల్లా నుంచి ముగ్గురికి పదవులు రావడం కూడా ఆయనను తప్పించడానికి కారణంగా తెలుస్తోంది.

# ఆకర్షిస్తున్న పెట్టుబడి దారులు

-మొదటిపేజీ తరువాయి

ల్యాండ్ నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. హైదరాబాద్ సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిలో ఇదొక మైలురాయిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో ఇప్పటికే మూడు వ్యాపార పార్కులను కాపిటాల్యాండ్ నిర్వహిస్తోంది. ఇంటర్నేషనల్ టెక్ పార్క్ హైదరాబాద్ హైదరాబాద్, సైబర్ పెర్ల్ ఏర్పాటు చేసిన క్యాపిటల్ ల్యాండ్ హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ టెక్ పార్క్ రెండవ దశ పనులు ఈ ఏడాది ప్రారంభమై 2028నాటికి పూర్తయ్యే అవకాశం ఉంది.



తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల ద్వారా తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మంచి ఫలితాలు రాబడుతోంది. మూడు రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి బృందం సింగపూర్ పారిశ్రామికవేత్తలతో సమావేశాలు, ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. క్యాపిటల్ ల్యాండ్ ప్రధాన కార్యాలయం సింగపూర్‌లో ఉంది. ప్రపంచంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల్లో ఇది కూడా ఒకటి. వివిధ వ్యాపారాలు సైతం చేస్తోంది. రిటైల్ ఆఫీస్, లాజిస్టిక్స్, డేటా సెంటర్ల ద్వారా కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఈ కంపెనీలో హైదరాబాద్‌లో మూడు రకాల వ్యాపారాలు చేస్తోంది.

కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్ తొలిరోజు పర్యటనలోనే కీలక ఒప్పందం జరిగింది. సింగపూర్ ఐటీఈ ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌తో తెలంగాణలో ఎంగ్ ఇండియా యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఐటీఈ పాఠ్యాంశాలను స్కిల్ వర్శిటీ ఉపయోగించుకోనుంది. ఈ మేరకు స్కిల్ యూనివర్సిటీ వీసీ, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ మధ్య ఒప్పందం కుదిరింది.

సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరఫున అకడిమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్, ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ సంతకాలు చేశారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది.

# మరో భారీ సైబర్ మోసం..
# కోట్లు కాజేసిన ముఠా

**జనగామ :** పేరు ఏదైనప్పటికీ ఆన్‌లైన్ చైన్ దందాలన్నీ ఒకేలా పనిచేస్తున్నాయి. మొదట్లో ఆకాశానికెత్తే లాభాలు చూపుతాయి. మెల్లగా చైన్ లింక్ దందాలో ఇరికిస్తాయి. 'ఇక నువ్వు కూడా ఓ అయిదుగురికి చేరిస్తేనే నీకు లాభాలు వస్తాయి'. అనే పరిస్థితికి తీసుకువస్తాయి. అధిక లాభాలు వస్తాయన్న అత్యాశతో రూ. లక్షల్లో పెట్టిన పెట్టుబడితో పాటు ఎంతో కొంత లాభాలను పొందాలని ఆ దందాల్లో చాలామంది కూరుకు పోతున్నారు. తాజాగా జనగామ జిల్లాలో బయటపడిన భారీ సైబర్ మోసంతో ఇలా ఇరుక్కుపోయిన వాళ్లే ఎక్కువగా ఉన్నారు. ఇందులోనూ అధికశాతం మధ్య తరగతి కుటుంబాలవారే. గతంలోనూ చాలా ఆన్‌లైన్ దందాలు ఎన్నో కుటుంబాలను రోడ్డుపాలు చేశాయి. తాజాగా భారీ ఆన్‌లైన్ మోసం జనగామ జిల్లాలో బయటపడింది. కోస్తా వెల్ గ్రోన్ యాప్‌లో పెట్టుబడి పెడితే రెట్టింపు అవుతాయని నిర్వాహకులు నమ్మించారు. ఏజెంట్ల మాటలు నమ్మి భారీగా పెట్టుబడులు పెట్టాక విత్ డ్రా ఆప్షన్‌ను నిర్వాహకులు తొలగించారు. మోసపోయామని గమనించి పోలీసులను పలువురు బాధితులు ఆశ్రయించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ కేంద్రంగా యాప్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రూ. 20కోట్ల మేర మోసం జరిగినట్లుగా పోలీసుల విచారణలో తేలింది. ఇలా జనగామ జిల్లాలో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. భారీ ఆన్‌లైన్ పేరుతో సుమారు రూ. 20 కోట్లను మేర కేటుగాళ్లు వసూలు చేశాడు. పలు యాప్స్‌లో ట్రేడింగ్ చేస్తూ భారీగా సంపాదించుకోవచ్చని కేటుగాళ్లు ఆశ చూపించారు. భాదితులు మోసపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.

**అప్పులు చేసి పెట్టుబడులు..**



జనగామ జిల్లా కేంద్రంతో పాటు చుట్టు పక్కల గల పలు గ్రామాలు, మండలాల్లో కొన్ని నెలలుగా ఈ దందా జోరుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. రూ. కోట్లలో లావాదేవీలు జరుగుతున్నట్లు సంబందిత వర్గాలు అంటున్నాయి. పదుల సంఖ్యలో మార్కెట్‌లో చలామణి అవుతున్న పలు యాప్‌లలో పెట్టుబడులు పెట్టి వందల సంఖ్యలో బాధితులు లబోదిబోమంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఏ నలుగురు కలిసినా జరుగుతున్న చర్చ ఒక్కటే...ఆన్‌లైన్ వ్యాపారంలో 'నేను ఇంత పెట్టాను..నువ్వు ఎంత పెట్టావు' అని. ఇలా ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టిన వారు ఎదుటి వారిని ప్రభావితం చేసేందుకు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారు. క్రిప్టో కరెన్సీకి చెందిన పదుల సంఖ్యలో గల యాప్ బ్లాక్ చైన్ దందాలు మార్కెట్‌ను కుదిపేస్తున్నాయి. ఈ ఆన్‌లైన్ మోసపూరిత దందాలో పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు గడించవచ్చనే కేటుగాళ్ల మాటలతో నిత్యం ఎంతో మంది సామాన్యులు ఈ దందాల వైపు ఆకర్షితులవుతున్నారు. అప్పులు చేసి దందాలో పెట్టుబడులు పెట్టి మోసానికి గురవుతున్నారు.

**వెలుగులోకి భారీ మోసం....**

జనగామ జిల్లాలో ఈ భారీ మోసం బయటకు వచ్చిన తర్వాత ఆన్‌లైన్ కథలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ దందాలో ఎక్కువగా మధ్యతరగతి కుటుంబాలు, వ్యాపారులు, యువత, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రియల్ వ్యాపారులు ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఇలాంటి కుటుంబాలు ఈ దందాలో తమ శక్తికి మించి పెట్టుబడులు పెట్టాయి.

**వారిపైనే పూర్తిగా ఫోకస్**

పలువురు వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, అధికారులే నేరుగా ఈ దందాలో ఉండటమే జిల్లాలో వేగంగా విస్తరించడానికి కారణంగా తెలుస్తోంది. గతంలో చాలా ఆన్‌లైన్ దందాలు నిర్వాహకులు చేసినట్లే.. ఇందులోనూ సమాజంలో కొంత పేరుండి, వాళ్లు చెబితే పదిమంది వింటారు. అనే వారినే ఎంచుకుంటున్నారు. ప్రధానంగా గ్రామాల్లో పలువురు ఉద్యోగులు, నేతలు, పట్టణ ప్రాంతాల్లో ఉద్యోగులు, అధికారులు, వైద్యులు ఇలా...కొన్ని ప్రభావిత వర్గాలను ఎంచుకుని వారిపైనే పూర్తిగా ఫోకస్ పెట్టి మరీ చేర్చుకుంటున్నారు. వారు కూడా అత్యాశకు గురై ఈ దందాలోకి రావడంతో వీరిని నమ్మి మిగిలిన వారంతా చేరుతూ మోసపోతున్నారు.

## నిరంతరంగా రేషన్ కార్డులు పంపిణీ




-మొదటిపేజీ తరువాయి

ఆ ప్రక్రియలో భాగంలో.. పల్లెల్లో కొత్త రేషన్ కార్డులు పొందినవారి జాబితాలు పొందుపరుస్తున్నారు. అయితే.. ఈ లిస్టుల్లో పేర్లు లేకపోవటంతో.. చాలామంది ఆందోళన చెందుతున్నారు. ఇన్నాళ్లు ఎదురుచూసినా తమకు కొత్త రేషన్ కార్డులు రావేమో అని.. హైరానా పడుతున్నారు. ఈ సందర్భంగా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం స్పష్టత ఇచ్చారు. పాత రేషన్ కార్డులు తొలగిస్తామని జరుగుతోన్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదన్నారు. పాత రేషన్ కార్డులు అలాగే ఉంటాయని క్లియర్ కట్‌గా చెప్పేశారు. దరఖాస్తు పెట్టుకున్నట్లయితే పాత రేషన్ కార్డుల్లో కొత్తవారిని కూడా చేరుస్తామని కూడా వివరణ ఇచ్చారు. ఇటవల చేసిన క్యాస్ట్ సెన్సస్ రిపోర్ట్ ఆధారంగానే రేషన్ కార్డుల ప్రక్రియ ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. అయితే.. ప్రస్తుతం ప్రకటిస్తున్న జాబితాల్లో పేర్లు లేకపోతే టెన్షన్ పడొద్దని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గ్రామ సభల్లో మళ్లీ అప్లై చేసుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా రేషన్ కార్డులు పంపిణీ అనేది నిరంతరంగా కొనసాగుతుందని చెప్పారు. మంత్రి ప్రకటనతో.. ప్రస్తుతం జాబితాల్లో పేర్లు లేనివారికి ఊరట లభించింది. కాగా రేషన్ కార్డు అర్హత ఉండి కూడా రాకుంటే.. సంబంధిత అధికారికి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వొచ్చు.

## కాంగ్రెస్ పార్టీకి అది వెన్నతో పెట్టిన విద్య.. కేటీఆర్ సెటైర్లు



కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు ఢిల్లీలో ఆ పార్టీ అనుసరిస్తున్న వైఖరే సజీవసాక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అవసరం ఉన్నప్పుడు ఒకలా, అవసరం తీరిపోయాక మరోలా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ పట్ల ప్రదర్శిస్తున్న వైఖరికి, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఇండియా కూటమిలో ఉన్న అదే కేజ్రీవాల్ పట్ల కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని పరిశీలిస్తే అది తెలుస్తుందని తెలిపారు. నిన్నటిదాకా సత్యసంధుడు, వివేకవంతుడు, నీతిమంతుడిగా కనిపించిన కేజ్రీవాల్‌లో ఉన్నపళంగా నేడు అవినీతిపరుడిగా, చెత్తనాయకుడిగా కనిపిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రాజకీయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటించే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఒక పాఠ్యపుస్తకమని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలు అమలు కోసం ఏడాది కాలంగా తెలంగాణలోని విద్యార్థులు, రైతులు, వృద్ధులు, మహిళలు ఏడాదికాలంగా నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీ అవే తరహాలో హామీలను ప్రజలకు ఇస్తుందని మండిపడ్డారు. ఢిల్లీ ఓటర్లను మోసం చేయడానికి ముందు తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి, వారి అనుభవాలను తెలుసుకోవాలని సూచించారు.

## ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర

-మొదటిపేజీ తరువాయి



విక్రమార్క మాట్లాడుతూ.."తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అనుమానాలు పెట్టుకోకండి. గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. అలాగే చెరువులు, అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం. టూరిజం అభివృద్ధితో ఎర్రుపాలెం మండల ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీధ్రంపేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్‌లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. బనిగండ్లపాడులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకువస్తాం. బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కాలేజీ తీసుకువచ్చి మాజీ మంత్రివర్యులు శీలం సిద్ధారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. కట్టలేరుపై బ్రిడ్జి నిర్మిస్తాం. మధిర లింకు రోడ్డు ఎర్రుపాలెం నుంచి బనిగండ్లపాడుకు రోడ్డు విస్తరించి బనిగండ్లపాడును సెంటర్ పాయింట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బనిగండ్లపాడులో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎర్రుపాలెం 50 పడకల ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని" చెప్పారు.

## ఘనంగా భగవాన్ యోగి వేమన

# జన్మదిన వేడుకలు పల్లకి ఊరేగింపు సేవ

**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి జనవరి 19:** వేమన పద్యాలు యోగిగా మారడానికే అని ఆదివారం రోజున హనుమకొండ, టీఎన్ జిఓఎస్ కాలనీ, శ్యామల ఏసీ గార్డెన్స్ వెనుక, పింగిలి అశోక్ రెడ్డి ఇంటి వద్ద త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక జమ్మికుంట కమిటీ ఆధ్వర్యంలో వేమన భగవాన్ ఊరేగింపు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఫిరంగి సునీల్ కుమార్ 56వ డివిజన్ హనుమకొండ,టీఎన్ జిఓఎస్ కాలనీ ఫౌండర్ పింగిలి అశోక్ రెడ్డి,టీఎన్ జిఓఎస్ కాలనీ మాజీ ప్రెసిడెంట్ నల్లాల సులోచన రాజిరెడ్డి కాలనీవాసులు రిటైర్ టీచర్ సంపేట రాఘవులు, తుపాకుల దశరథం సామాజిక కార్యకర్త,రాజిరెడ్డి రిటైర్డ్ హెడ్ మాస్టర్,కిషన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హెడ్ మాస్టర్,మురలీధర్ రెడ్డి హెల్త్ డిపార్ట్ మెంట్ వెంకటేశ్వర టెంపుల్ ఇన్చార్జి శ్రీరంగం సార్,వీ





రవీందర్ రెడ్డి కాలనీ వాసులు,పింగిలి కేశవరెడ్డి కాలనీవాసులు, తుమ్మల పుష్ప రాజిరెడ్డి కాలనీ వాసులు,రావుల రష్మీ త్రినాథ్ రోహిత్ రెడ్డి, చందుపట్ల సుజాత కాలనీ వాసులు, లక్కినేపల్లి సంధ్యారాణి కాలనీ వాసులు ,ఎర్ర సాని మధుసూదన్ రెడ్డి రైల్వే డిపార్ట్ మెంట్ ఉత్తర తెలంగాణ కమిటీల సభ్యులు కూడా పాల్గొని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి రచించిన అనుభవ జ్ఞానమైన వంద ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రదర్శిస్తూ వేమన భగవాన్ ఊరేగింపు వేడుకలు జరుపుకున్నారు

## యువత క్రీడల పై

# ఆసక్తి చూపాలి- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 19:** క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువకులు ఉన్నత విద్యతో పాటు క్రీడల పై కూడా ప్రత్యేక దృష్టి సారించి రాణించాలని ప్రతి ఒక్కరూ క్రీడలపై ఆసక్తి చూపాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీ లోని శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ప్రియ దర్శిని జూరాల ప్రాజెక్టు కార్యాలయం లో పెబ్బేరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొని ఆయన యువకులతో కలిసి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల కోసం అనేక చర్యలు చేపట్టిందని అన్నారు. క్రీడా పోటీలను ప్రతి ఒక్కరు స్పూర్తిదాయకంగా తీసుకుని గెలుపోటములు ప్రతి ఒక్కరికి సహజమని ఓటమి చెందిన వారు మరింత కసిగా ఆడి వారి వారి ప్రతిభను నిరూపించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి ఒక్కరూ సమయం చూసుకొని యోగ, ధ్యానం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోనే క్రీడాకారుల సంఖ్య ఎక్కువగా ఉన్న జిల్లా వనపర్తి కావాలన్నారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా క్రీడాకారుల పైన ఆసక్తి చూపలేదని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలపై శ్రద్ధ చూపిస్తూ



యువకులను ఉత్తేజ పరిచేందుకు సిద్ధంగా ఉందన్నారు.పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని నాయకులు, కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ లు ఎల్ల స్వామి, అక్కమ్మ ,అశ్విని సత్యనారాయణ ,నాయకులు గంధం రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, బురమోని రాములు యాదవ్, మాజీ డైరెక్టర్ రాములు,భాను ప్రకాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ని సన్మానించిన బిజెపి మండల శాఖ నాయకులు



**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి జనవరి 19:** కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా ఎన్నికైన బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగా రెడ్డి ని కోరుట్ల మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు పంచిరి విజయ్ కుమార్ తదితరులు ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా అధ్యక్షులు పంచిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోని ఐదు దశాబ్దాల కళ నెరవేర్చిన ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానికంగా ఉండే పల్లె గంగారెడ్డి ని చైర్మన్ గా నియమించడం ఆనందకరమని అదే విధంగా ఈ పసుపు బోర్డు ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్ర పసుపు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ బోర్డు వల్ల పసుపు ఎగుమతులు పెరుగుతాయని తెలిపారు

ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు పంచిరి విజయకుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబల్ల సుదర్శన్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ బిజెవైఎం మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి రాజు ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు చల్ల లింగారెడ్డి యూసుఫ్ నగర్ సర్పంచ్ తుకారాం గౌడ్ వెంకటాపూర్ సర్పంచ్ తోట లింగారెడ్డి పిఎ సిఎస్ వైస్ చైర్మన్ బొలిశెట్టి రాజేందర్ కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు రాజు మరియు మండల నాయకులు తుక్కా రెడ్డి భూమా నందం చాట్ల ఆనంద్ నాగరాజు సతీష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీరంగాపురం

# రంగనాథ స్వామి అధ్యయనోత్సవాలు

**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 19:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఉత్తర శ్రీరంగంగా ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి అధ్యయనోత్సవాలు ఆదివారం గరుడసేవ తో అంగరంగ వైభవంగా ముగిశాయి. ముందుగా రంగనాథ స్వామి వారిని గరుడసేవ తో మాడవీధుల్లో ఊరేగించి ,అనంతరం వైకుంఠ ద్వారం గుండా భక్తులకు దర్శనం ఇవ్వడంతో అధ్యయనోత్సవాలు ముగిసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు విష్ణు నారాయణాచార్యులు తెలిపారు. సందర్భంగా ప్రధాన అర్చకులు విష్ణు నారాయణాచార్యులు అధ్యయ నోత్సవాలు యొక్క విశిష్టతను భక్తులకు వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు కన్నయాచార్యులు, సురేషాచార్యులు, గోవిందయాచార్యులు ఆలయ సిబ్బంది



మహేష్, శేఖర్, రంగస్వామి ,గోపాల్, కృష్ణయ్య,సుధాకం ్,వంశీ మరియు మత్స్యకారులు, భక్తులు పాల్గొన్నారు.

## దుబాయ్ లో వి వి రావు పేట్

# గల్ఫ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**షణ్ముఖ వెలుగు న్యూస్ మల్లాపూర్ ప్రతినిధి జనవరి 19 :** వివి రావు పేట్ గల్ఫ్ సంఘం క్యాలెండర్ ను ఆదివారం రోజున దుబాయ్ లో గల్ఫ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరణ చేశారు. అలాగే గల్ఫ్ బాధితులకు అండగా ఎల్ల వేళలా సిద్ధంగా ఉంటామని, ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్న అందుబాటులో ఉంటూ అన్ని విధాల ఆదుకుంటామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘం అధ్యక్షులు తాము చేస్తున్న సేవలను గుర్తించి సంఘం సభ్యులను అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ రక్షణ సమితి అధ్యక్షులు నర్సింహా, బీజేపీ ఎన్ఆర్ఐ సెల్ అధ్యక్షులు



వంశీ గౌడ్, సామాజిక సేవకులు కటుకం రవి, ఐపిఎఫ్ తెలంగాణ అధ్యక్షులు అరె శరత్ గౌడ్, వివి రావు పేట్ గల్ఫ్ సంఘం అధ్యక్షులు పెనుకుల అశోక్, రొద్ద శేఖర్, రఘుపతి, లక్ష్మారెడ్డి, పోతు రఘు, సురేందర్, పెనుకుల మల్లేష్, మహేష్, రహీమ్, శంకర్, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

### నేడు జరిగే కల్లు గీత కార్మికుల మహా ధర్నాను జయప్రదం చేయండి



అడ్డ గూడూరు మండల గౌడ సంఘం అధ్యక్షుడు పూజారి సైదులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 19:** కల్లు గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నేడు జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడ్డ గూడూరు గౌడ సంఘం అధ్యక్షుడు పూజారి సైదులు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడ్డ గూడూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని జిల్లాలో పెండింగ్ లో ఉన్న గీత కార్మికుల ఎక్స్ గ్రే షియా రెండు కోట్ల 67 లక్షల రూపాయలు విడుదల చేయాలని అన్నారు. జిల్లాలో 17 వేల మంది కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి రక్షణ మోకులను తక్షణమే అందించాలని అన్నారు. 50 సంవత్సరాల దాటిన ప్రతి గీత కార్మికునికి 4000 రూపాయలు పెన్షన్ తక్షణమే మంజూరు చేయాలని అన్నారు. నేడు జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాకు గౌడ సంఘం నాయకులు సభ్యులు గౌడన్నలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మీపతి,గడ్డం శ్రీహరి,గడ్డం సోమన్న,గోదాల రాములు, నిమ్మల యాదయ్య, పులిపలుపుల కృష్ణమూర్తి, పులిపలుపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

### నేడు జరిగే కల్లు గీత కార్మికుల మహా ధర్నాను జయప్రదం చేయండి



అడ్డ గూడూరు మండల గౌడ సంఘం అధ్యక్షుడు పూజారి సైదులు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి జనవరి 19:** కల్లు గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నేడు జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడ్డ గూడూరు గౌడ సంఘం అధ్యక్షుడు పూజారి సైదులు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడ్డ గూడూరు మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని జిల్లాలో పెండింగ్ లో ఉన్న గీత కార్మికుల ఎక్స్ గ్రే షియా రెండు కోట్ల 67 లక్షల రూపాయలు విడుదల చేయాలని అన్నారు. జిల్లాలో 17 వేల మంది కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి రక్షణ మోకులను తక్షణమే అందించాలని అన్నారు. 50 సంవత్సరాల దాటిన ప్రతి గీత కార్మికునికి 4000 రూపాయలు పెన్షన్ తక్షణమే మంజూరు చేయాలని అన్నారు. నేడు జరిగే యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నాకు గౌడ సంఘం నాయకులు సభ్యులు గౌడన్నలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం లక్ష్మీపతి,గడ్డం శ్రీహరి,గడ్డం సోమన్న,గోదాల రాములు, నిమ్మల యాదయ్య, పులిపలుపుల కృష్ణమూర్తి, పులిపలుపుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

### నేడు కలెక్టరేట్ ఎదుట గీత కార్మికుల ధర్నా



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 19:** తెలంగాణ రాష్ట్రంలోని కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తలపెట్టిన నేటి ధర్నాను జయప్రదం చేయాలని కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి కల్లుగీతా కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలకు నోచుకోకపోవడం బాధాకరమన్నారు. జిల్లా వ్యాప్తంగా గీతా కార్మికుడికి ఇవ్వాల్సిన ఎక్స్ గ్రేషియా 2 కోట్ల 67 రూపాయలు బాధిత కుటుంబాలకు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులందరికీ సేఫ్టీ మోకులు పెన్షన్ 4వేల రూపాయలు ప్రతి గీత కార్మికునికి మోటార్ సైకిల్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిట్ట శంకరయ్య నల్లమాస తులసయ్య బొమ్మకంటి బాలరాజు బొమ్మకంటి లక్ష్మీనారాయణ సూదగాని రాజయ్య భీమగాని నరసింహ బొమ్మకంటి అంజయ్య మొరిగాడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక గ్రూప్ సేవలు ప్రశంసనీయం -ఆలేరు ఎస్సై రజనీకర్




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 19:** సేవ దృక్పథాన్ని అలవరుచుకుని గొప్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్న సైనిక్ గ్రూపును ఆలేరు ఎస్సై రజనీకర్ ప్రశంసించారు.
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో ఆదివారం సైనిక గ్రూప్ తలపెట్టిన కార్యక్రమంలో ఎస్సై రజనీకర్ ముఖ్య అతిథిగా పాల్గొని స్టేట్ సెంట్రల్ (ఆర్మీ సీఆర్పీఎఫ్ సిఐఎస్ఎఫ్ ఐటీబీపీ బీఎస్ఎఫ్) తదితర ఉద్యోగాల కోసం నిజాయితీగా కష్టపడి చదివే పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పోటీ పరీక్షల అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజనీకర్ మాట్లాడుతూ అభ్యర్థులకు పలు సలహాలు సూచనలు అందిస్తూ బాగా కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించేందుకు సైనిక గ్రూప్ కృషి చేయాలని కోరారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన సైనిక గ్రూప్ మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ప్రోత్సహిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ ఫౌండర్ కానిస్టేబుల్ బండారి ప్రసాద్ ముదిరాజ్ ఎస్సై ఫైజల్ ఎస్సై విజయ ఏఎస్సై ఆంజనేయులు హెచ్ సి జహంగీర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## పేదలకు చట్ట పరిధిలో ఉన్న హక్కులను పరిరక్షించండి



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 19:** మియాపూర్ డివిజన్ లోని సర్వే నెంబర్ 28 సిఆర్పిఎఫ్ సమస్య పరిష్కరించాలని కోరుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసిన మియాపూర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు మరియు నడిగడ్డ తండా సుభాష్ చంద్రబోస్ నగర్ ఓంకార్ నగర్ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన విశ్వేశ్వర్ రెడ్డి సమస్య పరిష్కరించడానికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మియాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పార్నంది మాణిక్ రావు, నడిగడ్డ తండా కు చెందిన నాయిని రత్నకుమార్, రవీందర్ నాయక్, సుభాష్ చంద్రబోస్ నగర్ కు చెందిన వెంకట్, ఓంకార్ నగర్ కాలనీకి చెందిన పత్తి భాషా శివ, కప్పెర జంగయ్య లు పాల్గొన్నారు.

## వ్యాయామంతో ప్రత్యేక ఉత్తేజం- కొండ విజయ్ కుమార్







**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి జనవరి 19:** యువత ప్రతి నిత్యం వ్యాయామం చేస్తే రోజు వారీ పనుల్లో కొత్త ఉత్తేజం వస్తుందని తెలంగాణ ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం వరల్డ్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో చందా నగర్ హుడా కాలనీలో డి క్రాస్ ఫిట్ నెస్ స్టూడియోస్ లో నిర్వహించిన నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలను కొండ విజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ నగరంలో సరికొత్త హంగులతో జిమ్ లో ఏర్పాటుతో యువతలో శారీరకంగా ధృడంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పవర్ లిఫ్టింగ్ పోటీలు స్నేహ పూర్వక వాతావరణం ఏర్పాటు చేస్తాయని కొండ విజయ్ పేర్కొన్నారు పోటీల్లో విజేతలకు బహుమతులను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రేఖ కార్యదర్శి తిరుపతి ప్రసాద్ సునీల్ రాజ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 19:** ఉప్పల్ నియోజకవర్గ క్షత్రియ సమాజ్ సంఘం సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బస్వర్ క్షత్రియ సమాజ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కాప్రా లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపు లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇంకా భవిష్యత్తులో ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, క్షత్రియ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ కాప్రా సర్కిల్ అధ్యక్షుడు కిషోర్ జాయింట్ సెక్రటరీ విజయ్ మహిళ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.


## 50 వ స్వర్ణోత్సవాల కు అంగరంగ వైభవంగా ముస్తాబైన చిత్తారమ్మ తల్లి దేవాలయం

నేడే అమ్మవారి ప్రధాన జాతర ప్రారంభోత్సవం

ఈ నెల 25 వరకు జరగనున్న జాతర స్వర్ణోత్సవాలు

భక్తులకు ఇబ్బందులు లేకుండా పూర్తైన ఏర్పాట్లు, - దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు పూర్తి



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి జనవరి 19:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం గ్రామ దేవతగా వెలసిన శ్రీ చిత్తారమ్మ దేవి అమ్మవారిని అశేష భక్తులు విశ్వాసాలతో కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, అమ్మ అని పిలిచే వారికి చల్లని తల్లిగా, భక్తుల బాధలు చింతలు తొలగించే అమ్మగా, నిత్య పూజలు అందుకుంటూ అందరికి తన దివ్యమైన ఆశీస్సులతో ఆశీర్వదిస్తున్న తల్లిగా వెలసి 50 ఏళ్లుగా విరాజిల్లుతున్న అమ్మవారి ఆలయం స్వర్ణోత్సవాలకు సుందరంగా ముస్తాబైంది. నేడే అమ్మవారి ప్రధాన జాతర ప్రారంభోత్సవం భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ చిత్తారమ్మ దేవి స్వర్ణోత్సవాలకు ఆలయ ప్రాంగణం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆదివారం 19 ఉదయం నుండి స్వర్ణోత్సవాల ఘట్టం ప్రారంభమై 25 న మహా అన్నదానం తో ఉత్సవాలు ముగియనున్నాయని ఆలయ కమిటీ పేర్కొంది. శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు నగరం నలుమూలల నుంచే కాకుండా వివిధ జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి సైతం అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షలాదిగా భక్తులు తరలివస్తుంటారు. ప్రతి యేటా నిర్వహించే అమ్మవారి జాతరకు ఈ ఏడాదితో అమ్మవారు వెలసి 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా స్వర్ణోత్సవాలు జరుపుకోవడం విశేషమని, ఈ సారి అమ్మవారి జాతరకు అత్యధికంగా భక్తులు వస్తారనే అంచనాలు ఉన్నాయని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ బందోబస్తు తో కూడిన అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ అంతయ్య గౌడ్ పేర్కొన్నారు.

### భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు

కొలిచిన వారికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ చిత్తారమ్మ దేవి స్వర్ణోత్సవాలకు సర్వాంగ సుందరంగా ఆలయాన్ని ముస్తాబు చేయడంతో పాటు అమ్మవారి దర్శనానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు ఏర్పాట్లు పూర్తి చేశామని నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథులు అధికారులకు స్వాగతం పలికేందుకు వారం క్రితం నుంచే అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి యేటా జనవరి మాసంలో నిర్వహించే అమ్మవారి జాతరలో పోతురాజుల విన్యాసాలు, శివ శక్తుల పూనకాలు, అమ్మవారి భవిష్యవాణి, మహిళలు సమర్పించే బోనాలతో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఆధ్యాత్మిక వాతావరణంలో ఆహ్లాదకరంగా అమ్మవారి దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక నిఘాను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, కావున భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు ఆలయ చైర్మన్ అంతయ్య గౌడ్ మరియు కమిటీ సభ్యులు, జాతర నిర్వాహకులు తెలిపారు

## సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకం

టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి






**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము హైదరాబాద్ జనవరి 19:** సమాజాన్ని జాగృతం చేయడంలో పత్రికల పాత్ర కీలకమని మాజీ స్పీకర్, శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. టివైజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ను తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆధ్వర్యంలో మాజీ స్పీకర్,శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనా చారి,సభ అధ్యక్షులు కొలేటి దామోదర్,సినీ నటులు నరేష్, పవిత్ర, జయసుధ, శివ బాలాజీ లు ఆవిష్కరించారు. ఒదాల నటుడు శోభన్ బాబు 89 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని తెలుగు భాష సంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి,సిల్ వెల్ కార్పొరేషన్ - శృతి లయ ఫౌండేషన్ హైదరాబాద్ రవీంద్ర భారతిలో సినీ స్వరాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శోభన్ బాబు 69 సినీ స్వరాలను నటుడు నరేష్ కు బహుకరించారు. అదే విధంగా డాక్టర్ తనుగుల జితేందర్ రావు ను శాలువా, మెమొంటో తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి వై జే ఎఫ్ యూనిట్ ద్వారా డాక్టర్ తనుగుల జితేందర్ రావు తన సేవలను కొనసాగించడం అభినందనీయమని అన్నారు.
జర్నలిజం అనేది ఒక పవిత్రమైన వృత్తి అని సమాజం పట్ల బాధ్యత గల వారిని గుర్తించి గౌరవించడం గొప్ప విషయమన్నారు.ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేది మీడియానే అని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా జర్నలిస్టులు అందించే సేవలు గొప్పవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహ రావు,సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ రఫీ, శోభన్ బాబు అఖిలభారత సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ బాబు , శృతి లయ చైర్మన్ బక్క భీమ్ రెడ్డి, శృతి లయ వ్యవస్థాపక కార్యదర్శి ఆమని, ఆదర్శ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు,శ ోభన్ బాబు సేవాసమితి సేవా కర్తలు, ప్రముఖ గాయనీ గాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సర్వేను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన కలెక్టర్





**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 19:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా పకడ్బందీగా సర్వేను చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా రేషన్ కార్డుల సర్వేను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో సర్వే బృందాల పనితీరును తనిఖీ చేసి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు ఆహార భద్రత (రేషన్ కార్డులు) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులను అందించేందుకు సర్వే లో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి , అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి , వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబ సభ్యుల వివరాలు , పథకాలకు అర్హత వంటి అంశాలను కలెక్టర్ సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ సూచించారు. సర్వేలో జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు , పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మునిసిపల్ వార్డుల్లో పరిశీలనకు వచ్చే అధికారులు సిబ్బంది పంచాయతీల్లో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు మీ సేవా కేంద్రాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. మిస్ అయిన దరఖాస్తుదారులు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.
నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26 వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని అర్హత కలిగి దరఖాస్తు చేయని వారు దరఖాస్తు చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ రామ్ రెడ్డి జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య మండల ప్రత్యేక అధికారులు ఎమ్మార్వో లు , ఎంపిడిఓ లు తదితరులు ఉన్నారు.

## భీమారం మండల బీసీ, ఎస్టి,ఎస్సి, మైనారిటీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నియామకం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 19:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండల బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ భాస్కర్ ప్రధాన కార్యదర్శి ఇరుగు రాళ్ల లక్ష్మణ్ కార్యదర్శి రేండ్ల లచ్చయ్య పటేల్ ల ఆదేశాల మేరకు భీమారం మండల అధ్యక్షులుగా ప్యాట నరహరి పటేల్, ఉపాధ్యక్షులుగా సుందరగిరి నర్సయ్య గౌడ్, జగిత్యాల జిల్లా కార్యదర్శిగా నీలి అంజయ్య లను నియమించారు ఈ కార్యక్రమంలో నీరటి మల్లేశం, చెక్కపెల్లి శంకర్, కాల్వ లింబాద్రి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఉద్యమాల్లో
# చిరస్మరణీయుడు కామ్రేడ్ చెన్నమల్ల నర్సయ్య




సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 19:** దోపిడి, పీడన, అణిచివేత లేని సమానత్వ సమాజ స్థాపన కోసం జరిగే పోరాటాల్లో కామ్రేడ్ చెన్నమల్ల నర్సయ్య చిరస్మరణీయుడిగా వెలగొందుతాడని సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ చంద్రన్న, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లు అన్నారు. నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామంలో సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ చెన్నమల నర్సయ్య ప్రథమ వర్ధంతి సభ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభానికి ముందు కామ్రేడ్ చెన్నమల్ల నర్సయ్య స్మారకార్థం నిర్మించిన స్థూపం వద్ద కామ్రేడ్ చంద్రన్న జెండా ఆవిష్కరించారు. సందర్భంగా అమర వీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించిన
అనంతరం జరిగిన సభలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నీతి నిజాయితీ నిస్వార్థం తో ప్రజల తలలో నాలుక లాగా కామ్రేడ్ చెన్న మల్ల నర్సయ్య మెదిలారని గుర్తు చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం తుదికంత పరితపించాడని అన్నారు నారక్కపేట సర్పంచిగా ప్రజలందరికీ నిస్వార్థంగా ప్రజాసేవ చేశాడన్నారు. చెన్న మల్ల నర్సయ్య స్ఫూర్తితో ప్రజలంతా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) ప్రజా పంథా ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు కామ్రేడ్ పూనేం ప్రభాకర్ ,నల్లబెల్లి మాజీ ఎంపీపీ బానోత్ సారంగపాణి, సిపిఐ ఎం.ఎల్ జోనల్ కమిటీ కార్యదర్శి ఈర్ల పైడి, సొసైటీ చైర్మన్ మురళి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ గుప్తా, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ ,ప్రజా పంథా జిల్లా నాయకులు మైదంపాణి, బాబురావు, జి. రవి, ధార లింగన్న, బిచ్చ, జవహర్లాల్ పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, చెన్న మల్ల చైతన్య, కిరణ్, ఆలోచన తదితరులు పాల్గొన్నారు.

## జయ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 19:** ఎల్లారెడ్డి పేట మండలం గొల్లపల్లి లోని జయ హాస్పుటల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జయశ్రీ, డాక్టర్ కవితలు తెలిపారు. ఈ వైద్య శిబిరం లో ఎముకల సంబధిత వ్యాధులతో వచ్చిన రోగులకు ఎల్లారెడ్డి డాక్టర్ సాధన ఎంఎస్ ఆర్థో సర్జన్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమయిన మందులు వ్రాసి ఇచ్చారు. అలాగే గొంతు ముక్కు ,చెవి సంబధిత సమస్యలతో బాధపడుతూ వచ్చిన వారికి డాక్టర్ మోహన కృష్ణ,దంత సమస్యలతో ఇబ్బంది పడ్డ వారికి డాక్టర్ జయశ్రీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమయిన మందులు వ్రాశారు. ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ సాధన, డాక్టర్ మోహన కృష్ణ, డాక్టర్ ఎగదండి జయశ్రీ,డాక్టర్ ఎ బాబులు ఎల్లారెడ్డి పేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు కావడం విశేషం. ఉచిత వైద్య శిబిరం లో అధిక సంఖ్యలో వివిధ ఆరోగ్య సమస్యలకు ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు



## ప్రణవ్ బాబు సహకారంతో అంబేద్కర్ నగర్ గ్రామ స్మశాన వాటికలో బోరు పనులు ప్రారంభం




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 19:** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితెల ప్రణవ్ సహాయ సహకారాలతో హుజురాబాద్ మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలోని స్మశాన వాటిక దగ్గర నీటి బోరు వేయడం జరిగింది అది పూర్తి స్థాయిలో సక్సెస్ కావడం జరిగింది. దీనికి గాను వోడితెల ప్రణవ్ బాబుకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్ మరియు ఉమ్మడి దయాకర్ ఇమ్మడి రాజయ్య వంటల కుమారస్వామి ఇమ్మడి కుమార్ స్వామి కొండల ప్రకాష్ ఇమ్మడి వేణు రొండాల బుచ్చయ్య రెంటల్ రాజేష్ రాజశేఖర్ రెంటాల శ్రీకాంత్ ఉమ్మడి కుమార్ స్వామి లతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు

## అగ్రహారం పాలిటెక్నిక్
# కళాశాలలో ముగిసిన టైప్ రైటింగ్ పరీక్షలు



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి జనవరి 19:** గత రెండు రోజులుగా కొనసాగుతున్న టైప్ రైటింగ్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్ స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ తెలిపారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో ఆదివారం ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ బోర్డు ద్వారా నిర్వహించిన టైపు రైటింగ్ పరీక్షలు అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ భాస్కరా చారి పర్యవేక్షణలో శనివారం, ఆదివారం జరిగాయని అన్నారు. శనివారం ఉదయం రెండు బ్యాచ్ లు ఇంగ్లిష్, తెలుగు లోయర్ గ్రేడ్, జూనియర్ లోయర్ గ్రేడ్ , మధ్యాహ్నం ఇంగ్లీష్, తెలుగు హైయ్యర్ గ్రేడ్ బ్యాచ్ లు జరిగాయని, అదే విధంగా ఆదివారం కూడా టైప్ పరీక్షలు జరిగాయన్నారు. టైప్ రైటింగ్ నేర్చుకోవడం తో ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలు వస్తాయన్నారు. నేరుగా కంప్యూటర్ నేర్చుకున్న వారు కంప్యూటర్ పై గంట వ్యవధిలో చేసే పనిని టైప్ రైటింగ్ పాసైన వారు కేవలం 15 నిమిషాలలో పనిని ముగించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలు నిరుద్యోగులే కాకుండా విద్యార్థులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు కూడా టైప్ పరీక్షలు రాయడం జరిగిందన్నారు. టైప్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన వారు ప్రభుత్వ కార్యాలయాలలో కంప్యూటర్ పై చేసే పనిని అవలీలగా అతి తొందరగా చేసి ఉన్నత అధికారులకు మంచి సహాయ సహకారాలు అందించవచ్చు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హైకోర్టులో టైప్ రైటింగ్ పాసైన వారికి ఉద్యోగాలు పడ్డాయని ఈనెల 31 వ తేదీ వరకు టైప్ పాసైన వారు టైపిస్ట్, కాపిస్ట్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. టైప్ నేర్చుకోవడం వలన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపాల్ మజీద్ తెలిపారు.

## భవాని నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తా

– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
భారాస నాయకులు సాయి జెన్ శేఖర్



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 19:** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తున్నానని భవిష్యత్తులో ఎలాంటి సమస్యలున్నా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ
కాలనీలో నెలకొన్న సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్డు మొదలగు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిడి మోహన్ రెడ్డి కంచర్ల మధుసూదన్ రెడ్డి హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మేఘా రెడ్డి యువ సేన సభ్యులు



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 19:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పుల్లగూరి రాజు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఎస్సీ ఫెడరేషన్ మరియు మేఘా రెడ్డి యువ సేన సభ్యులు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ వాయిద్దీన్,ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు రమేష్, పర్వతాలు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ గ్రౌండ్ లో రిటైర్మెంట్ ఆర్టీసీ కార్మికుల సమావేశం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 19:** హైస్కూల్ గ్రౌండ్ లో( ఎంఈఒ) దగ్గర రిటైర్మెంట్ ఆర్టీసీ కార్మికుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రిటైర్మెంట్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. రాజయ్య హుజురాబాద్ డివిజన్ అధ్యక్షుడు ఆర్. చారి లు పాల్గొన్నారు . ఈ సమావేశానికి మార్త రవీందర్ అధ్యక్షత జరిగిన సమావేశంలో బి. రాజయ్య మాట్లాడుతూ త్వరలో రిటైర్మెంట్ సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల నిర్వహిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తూ రిటైర్మెంట్ కార్మికులకు రావాల్సిన 2017 పే స్కేల్ బకాయిలు మరియు వృద్ధాప్యంలో ఉన్న కార్మికులకు సూపర్ లగ్జరీ లో కూడా ఫ్రీగా అనుమతించాలని మంత్రి ని కోరుతామని ఎండి సర్జనార్ కు విన్నవించినా ఫలితం లేదని అందుకే సమావేశం నిర్వహించి పలు సమస్యలు లీవ్ ఇన్క్యాస్మెంట్ పైసలు ఆరోగ్య సమస్యలు పేషెంట్లకు ఇచ్చే మందులు రెండు నెలల కొకసారి ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశామని పింఛన్ సమస్యలు ఇంకా పలు సమస్యలు చర్చించి మహా సభను నిర్వహించి సభను విజయవంతం చేయవలసిందిగా రిటైర్మెంట్ కార్మికులందరినీ ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజయ్యను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో వేల్పుల ప్రభాకర్ ట్రెజరర్ పాండారి ఇవి ఆర్ నరసయ్య వి ఆర్ రావు పి సమ్మిరెడ్డి బోడ మల్లయ్య మండల కనకయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు

## క్రీడలు స్నేహా భావాల్ని పెంపొందిస్తాయి
## -సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 19:** ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ పోటీలను నిర్వహించారు. క్రికెట్ పోటీలను సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ డి నాగేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జ అరుణ్ కుమార్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదులు మరియు న్యాయమూర్తులు క్రీడలు ఆడటం పట్ల మానసికంగా ఉత్సాహంగా కొనసాగుతారని మరియు గెలుపు ఓటములు స్పోర్ట్స్ స్పిరిట్ గా తీసుకొని క్రీడాకారులు ఆడాలని కోరారు న్యాయవాదులు ప్రాక్టీస్ లో బిజీగా ఉండటం వల్ల క్రీడలు ఆడటంతో మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు మరియు బార్ ప్రెసిడెంట్ న్యాయమూర్తుల జట్ల మధ్య పోటీ జరుగగా ఫైనల్ మ్యాచ్ లో బార్ ప్రెసిడెంట్ జట్టు విజయం సాధించింది. ఈ పోటి ల్లో జూనియర్ సివిల్ జడ్జ నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు ఎలుముల రాంబాబు, ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్ ఉజ్జల శ్రీనివాస్ సిహెచ్ ఆనంద్ గౌడ్ వెంకట నరసయ్య వడ్డేపల్లి శ్రీనివాస్ పసునూరి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తుల రాజేందర్ శంకర్ రెడ్డి, జేడి సుధాకర్ తేలు ప్రతాప్,మహేష్ గంగాధర్ రాజశేఖర్ పురుషోత్తం శంకర్ లతో పాటు బార్ అసోసియేషన్ క్రీడాకారులు సభ్యులు పాల్గొన్నారు

## ఇటీవల మరణించిన గుగ్గిళ్ళ గంగారాం కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 19:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండల రాజలింగం పేట గ్రామంలో ఇటీవల మరణించిన గుగ్గిళ్ళ గంగారాం కుటుంబాన్ని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఏనుగు మనోహర్ రెడ్డి వెంట మాజీ సర్పంచ్ గాజోజి చారి, గంగ్ర సురేందర్ రావు,తోకల దయాకర్,రాజారపు రమేష్ జవ్వాజి శ్రీనివాస్ జలేంధర్ గౌడ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల అయ్యప్ప రెసిడెంట్స్ కాలనీ సొసైటీ ఏర్పాటు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి జనవరి 19:** జగిత్యాల అయ్యప్ప రెసిడెంట్స్ కాలనీ సొసైటీ ఏర్పాటు కోసం ఆదివారం కాలనీలో సమావేశం నిర్వహించారు. ప్రకాశ్, వనమాల వెంకటేశ్వర్లు, పాద నరేశ్, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కాలనీ అభివృద్ధి దృష్ట్యా పలు అభివృద్ధి అంశాలను సమావేశంలో ప్రస్తావించి, కాలనీ భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తూ సొసైటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా వేణుగోపాల్ రెడ్డి,జనరల్ సెక్రటరీ సామల రవీందర్,కోశాధికారి టీ ప్రకాశ్, గౌరవ సలహాదారు వెంకటేశ్వర్లు నరేశ్, ఉపాధ్యక్షులుగా విజయకుమార్,హరికృష్ణ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా జలంధర్, శ్రీనివాస్, రవీందర్, శంకర్ రావు, గౌరవ సలహాదారుగా వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నారు.

## నేడు జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రజావాణి రద్దు









**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19:** జగిత్యాల కలెక్టరేట్ లో ప్రతి సోమవారం 20 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26 న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి(రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సర్వే కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లాలోని అధికారులంతా క్షేత్ర స్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.

## టి ఎస్ టి యూ జగిత్యాల జిల్లా శాఖ ఉపాధ్యాయుల క్యాలెండర్ ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 19 :**టి ఎస్ టి యూ జగిత్యాల జిల్లా శాఖ నూతన సంవత్సర – 2025 క్యాలెండర్ ను ఆదివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము, టి ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు, ఎం శ్రీనివాస్ రెడ్డి, పోచంపల్లి కొమురయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి లింగంపల్లి లచ్చయ్య, నాయకులు అల్లె పరమేశ్వర్, కటుకం సురేందర్, రవి, సత్యనారాయణ, విజయ్, మహేందర్, సాయి, బి శ్రీధర్, దేవదాస్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మహాకుంభ మేళా

మహాకుంభ మేళా ఐక్యత, సమానత్వం అసాధారణ సంగమంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంలో ఎక్కడా వివక్షత, కులతత్వం లేదన్నారు. ప్రధాని ఆదివారం 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ప్రసంగించారు. మహాకుంభ మేళాలో యువత పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. యువతరం ఆచార వ్యవహారాలను తెలుసుకున్నప్పుడే మన మూలాలు బలపడుతాయన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రపంచ దేశాల నుంచి వస్తున్న ఆదరణ భారతీయులకు గర్వకారణమన్నారు. మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందన్న ప్రధాని.. అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిందన్నారు.

## కొండాపూర్ లో దయ్యాల వంశీ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ బహుమతులు ప్రదానం







**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 19:** ఇటీవలే ధర్మపురి తక్కళ్లపల్లి జాతీయ రహదారిపై ఎదురెదురుగా రెండు బైకులు ఢీ కొన్న ఘటనలో మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దయ్యాల వంశీ మరణించారు ఆయన జ్ఞాపకార్థం గా ఆయన స్నేహితులు చెరుకూరి శ్రీనివాస్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ తో పాటు కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కాశయ్య లు పాల్గొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన టీం కూ మొదటి బహుమతిగా 5016 రూపాయలు రన్నర్ అప్ కు 3016 రూపాయలను జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ చేతులు మీదుగా రూపాయలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్ననాటి మిత్రులు తమ మిత్రుడు లేదు అనే ఆలోచన రాకుండా ఉండాలంటే మిత్రులు ఒత్తిడికి గురి కావద్దని యువత డ్రగ్స్ గంజాయి వంటి అలవాట్లు లేకుండా మిత్రులు ఆటలపై చదువు పై దృష్టి పెట్టి జీవితంలో ముందుకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ ఎస్ నాయకులు వెంకటేష్ రాకేష్ సాయి కుమార్ సురేష్ రావు అస్లాం నాగరాజు,క్రికెట్ టోర్నమెంట్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో గంగానది తీరం వెంట ఏర్పాటు చేసిన టెంట్ సిటీలో ఈ ఘటన జరిగింది. గుడారాల్లో వంట కోసం తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్లు పేలడంతోనే ఈ అగ్ని ప్రమాదం జరిగినట్టు గుర్తించారు.
సమీపంలోని గుడారాలకు ఈ మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే గుడారాల వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు.
ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాలో సెక్టార్ 5లో మంటలు చెలరేగాయి. వారణాసిలోని వివేకానంద సేవా సమితి టెంట్‌లో భోజనం వండుతుండగా మంటలు చెలరేగినట్లు సమాచారం. ఇది అధికారికంగా ధృవీకరించలేదు. గ్యాస్ సిలిండర్లలో పేలుళ్లు సంభవించడంతో టెంట్లను మంటలు చుట్టుముట్టి పెద్ద ఎత్తున నల్లటి పొగ ఎగసిపడుతోంది. 20 నుంచి 25 టెంట్లు కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. మంటలను అదుపు చేసేందుకు ఆరు అగ్నిమాపక యంత్రాలు రంగంలోకి దిగాయి. అయినా మంటలు అన్ని వైపులా విస్తరిస్తున్నందున పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పరిసర ప్రాంతాలను ఖాళీ చేయిస్తున్నారు. మహాకుంభమేళా పరిధిలోకి వచ్చే శాస్త్రి బ్రిడ్జి, రైల్వే బ్రిడ్జి మధ్య ప్రాంతంలో మంటలు చెలరేగాయని అనధికారిక సమాచారం. సెక్టార్ 5లో చెలరేగిన మంటలు క్రమంగా సెక్టార్ 19, 20కి కూడా వ్యాపించాయి. బలమైన గాలి కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. సమీపంలోని టెంట్‌లను కూడా చుట్టుముట్టడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అగ్నిప్రమాదం తర్వాత జాతర ప్రాంతమంతా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు ఇంకా సమాచారం అందలేదు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని, భక్తులు ఆందోళన చెందాల్సిన పనిలేదని అధికార యంత్రాంగం ప్రకటించింది. పుకార్లను పట్టించుకోవద్దని భక్తులను విజ్ఞప్తి చేసింది. ప్రమాదం తీవ్రత, వాటిల్లిన నష్టంపై సమాచారం వెల్లడించలేదు.

**అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందంటే..**

భక్తులు బస చేసేందుకు జాతర ప్రాంతంలో గుడారాల ఏర్పాట్లు చేశారు. టెంట్‌లో బస, భోజనానికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లు ఉంటాయి. ఇక్కడ ఏదొక టెంట్‌లో ఉంచిన సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు. గుడారాలు ఒక వరుసలో ఏర్పాటు చేయడంతో ప్రమాదం తర్వాత మంటలు ఒకదాని తర్వాత మరొకదానిని చుట్టుముట్టాయి.

**పరుగులు తీసిన భక్తులు**

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న మహా కుంభమేళాలోని టెంట్ సిటీ 19వ సెక్టార్ లో ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం, ఒక్కసారిగా మంటలు, నల్లటి పొగ కమ్ముకోవడంతో భక్తులు భయంతో పరుగులు పెట్టారు. సుమారు 15 నుంచి 18 గుడారాలు పూర్తిగా దగ్ధమైనట్టు భావిస్తున్నారు.

**భక్తులను తరలించిన పోలీసులు**

పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఆ చుట్టుపక్కల గుడారాల నుంచి భక్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తొలుత గీతాప్రెస్ కు చెందిన టెంట్లలో మంటలు చెలరేగాయని... ప్రాణనష్టం జరిగినట్లు సమాచారమేదీ లేదని మహా కుంభమేళా డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు. అగ్ని ప్రమాదానికి పూర్తి కారణాలు, నష్టం వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.

# సైఫ్‌పై దాడి నిందితుడికి 5 రోజుల పోలీస్ కస్టడీ



ముంబై: సైఫ్ అలీఖాన్‌పై ముంబై నివాసంలో దాడికి పాల్పడిన నిందితుడికి ముంబై కోర్టు జనవరి 24వ తేదీ వరకూ పోలీస్ కస్టడీ విధించింది. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు నిందితుడిని బాంద్రాంలోని హాలిడే కోర్టు ముందు ముంబై పోలీసులు హాజరుపరిచారు. %ఈనెల 16వ తేదీ తెల్లవారుజామున దొంగతనం కోసం ముంబై బాంద్రా ఏరియాలోని సైఫ్ ఇంట్లోకి అడుగుపెట్టిన నిందితుడు ఆ క్రమంలోనే సైఫ్‌పై పదునైన బ్లేడుతో పలుమార్లు దాడికి పాల్పడ్డాడు. శరీరంపై ఏడు చోట్ల గాయాలైన సైఫ్ ఆ వెంటనే నగరంలోని లీలావతి ఆసుపత్రిలో చేరారు. అక్కడే ఆయనకు శస్త్రచికిత్స చేసి ప్రాణాపాయం లేదని వైద్యులు ప్రకటించారు. నిందితుడి కోసం గాలించిన ముంబై పోలీసులు థానే జిల్లాలోని హీరానందని ఎస్టేట్ వద్ద అతన్ని ఆదివారం ఉదయం పట్టుకున్నారు. నిందితుడిని బంగ్లాదేశ్‌కు చెందిన మహమ్మది షరిఫుల్ ఇస్లాం షెహజాద్‌గా గుర్తించామన్నారు. అతను బిజాయ్ దాస్‌గా పేరు మార్చుకుని ఇండియాలోకి అడుగుపెట్టినట్టు తెలిపారు. చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తూ ఐదు నెలల నుంచి ముంబైలో ఉన్నట్టు చెప్పారు.

**పోలీసుల వాదనను తోసిపుచ్చిన నిందితుడి లాయర్**

కాగా, నిందితుడు బంగ్లాదేశ్ పౌరుడని పోలీసులు చెప్పడాన్ని బిజాయ్ దాస్ తరఫు న్యాయవాది తోసిపుచ్చారు. తన క్లయింట్ ఆరు నెలల క్రితం ఇక్కడక వచ్చినట్టు పోలీసులు చెప్పిన కథనంలో నిజం లేదని. ఏడేళ్లుగా అతని థానేలో తన కుటుంబ సభ్యులతో ఉంటున్నాడని చెప్పారు. ఇది పూర్తిగా 43ఎ ఉల్లంఘన కిందకు వస్తుందని, సరైన ఇన్వెస్టిగేషన్ జరగలేదని తెలిపారు. తన క్లయింట్‌కు 5 రోజుల పోలీస్ కస్టడీ విధించినట్టు చెప్పారు. ఇదే సమయంలో నిందితుడికి సంబంధించిన నివేదిక 5 రోజుల్లో సమర్పించాలని పోలీసులను కోర్టు ఆదేశించిందని తెలిపారు

## 'భారత రాజ్యంతో పోరాటం'.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కేసు నమోదు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై మరో కేసు నమోదైంది. 'భారత రాజ్యంతో పోరాటం' అని ఆయన వ్యాఖ్యానించడంపై అస్సాం రాజధాని గౌహతికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశాడు. దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రాహుల్ గాంధీ రేకిస్తున్నారని ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదైంది. జనవరి 15న ఢిల్లీలోని కోట్లా రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కొత్త ప్రధాన కార్యాలయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. 'బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రతి సంస్థను స్వాధీనం చేసుకున్నాయి. మేం ఇప్పుడు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తోపాటు భారత రాజ్యంతో పోరాడుతున్నాం' అని అన్నారు. కాగా, రాహుల్ గాంధీ అన్న ఈ వ్యాఖ్యలపై పెద్ద దుమారం చెలరేగింది. అస్సాం రాజధాని గౌహతికి చెందిన మోంజిత్ చెటియా దీనిపై ఫిర్యాదు చేశాడు. రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో దేశంలో అశాంతి, వేర్పాటువాద భావాలను రేకెత్తిస్తున్నారని ఆరోపించాడు. శాంతి భద్రతలు, జాతీయ భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగించేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో గౌహతిలోని పాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో రాహుల్ గాంధీపై కేసు నమోదైంది. దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతను ప్రమాదంలో పడేసే చర్యలకు ఆయన పాల్పడినట్లు అందులో ఆరోపించారు. రాహుల్ గాంధీపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com